క్లుప్తంగా

నేడు గోదాంలను ప్రారంభించనున్న మంత్రి

బల్మూర్: మండలంలోని కొండనాగుల, తుమ్మెన్‌పేట గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ గోదాం, డ్రై యార్డ్ నిర్మాణాలను మంగళవారం ఉదయం 11:00 గంటలకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రారంభిస్తారని ఈసీఓ రావజర్ధన్‌రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, డీసీసీబీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి హాజరవు తారని పేర్కొన్నారు. తుమ్మెన్‌పేటలో విండో కార్యాలయం పున:ప్రారంభం, వీరంరాజ్‌పల్లి శివారులో గోదాంను ప్రారంభిస్తారని తెలిపారు.

కొండారెడ్డిపల్లికి కలెక్టర్, ఎస్పీ రాక

వంగూరు: దసరా పండుగ రోజు సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లికి రానుండటంతో మంగళవారం కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ గ్రామంలో పర్యటించనున్నారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు సీఎం పాల్గొననున్నారు.

జీరో బిల్లుల కోసం దరఖాస్తు చేసుకోండి

లింగాల: ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో విద్యుత్ బిల్లు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఈ అప్పలనాయుడు తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జీరో బిల్లుల ఆన్‌లైన్ పనులను ఆయన పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత పత్రాలను అందజేయాలని కోరారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

మన్ననూర్: అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి గ్రామానికి చెందిన చిన్నారి హేమంత్ రోహన్(4) వారం రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. చిన్నారి తల్లిదండ్రులు సోమవారం వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.

కల్వకుర్తిరూరల్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆశాదీప్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం పట్టణంలోని వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో అనీల్ కుమార్, కార్యకర్తలు ఉన్నారు.

ఎస్‌ఐకి సన్మానం

చారకొండ: ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌ఐ వెంకట్‌రెడ్డిని సోమవారం ధర్మసమాజ్ పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు నాగర్జున, మల్లేశ్, తానేష్, విజయ్ ఉన్నారు.

పత్తిపంటలో సస్యరక్షణ చర్యలు

చారకొండ: పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ విస్తరణ అధికారి వంశీ అన్నారు. మండలంలోని సిర్సనగండ్ల క్లస్టర్ పరిధిలోని అగ్రహారం తండా, గైరాన్ తండాల్లో సోమవారం క్షేత్రస్థాయిలో పత్తి పంటలను పరిశీలించారు. లద్దె పురుగు ఆశించినట్లు గుర్తించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కొల్లాపూర్ రూరల్: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య అన్నారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో సిలిండర్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అర్హులందరికీ రూ.500 కే సిలిండర్ అందజేస్తుందన్నారు. అన్ని వార్డుల కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎస్‌ఐ

లింగాల: నల్గొండ జిల్లా గుడిపల్లి మండలానికి చెందిన మద్దెల చెన్నయ్య ద్విచక్రవాహనంపై వెళ్తూ బల్మూర్ మండలం రామాజిపల్లి గేటు సమీపంలో అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. అదే సమయంలో అచ్చంపేట నుంచి లింగాలకు వస్తున్న ఎస్‌ఐ జగన్‌మోహన్ క్షతగాత్రుడిని గమనించి 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. గాయపడిన వ్యక్తిని అంబులెన్సులో ఎక్కించి అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

డ్రోన్ ద్వారా పిచికారీ

పెద్దకొత్తపల్లి: మండలంలోని దేవల్‌తిరుమలాపూర్‌లో సోమవారం డ్రోన్ ద్వారా వరిపైరుకు మందును స్ప్రే చేయించారు. సమయంతో పాటు మందులు ఆదా అవుతుండటంతో రైతులు డ్రోన్ల ద్వారా మందులను పిచికారి చేయిస్తున్నారు. వరిలో వచ్చే తెగుళ్ల నివారణకు అధికారుల సూచించిన మందులను వాడాలని ఏఓ శిరీష కోరారు.

మొక్కల పరిశీలన

కోడేరు: మండల కేంద్రంతో పాటు పస్పుల, జనుంపల్లి, తీగలపల్లి నర్సరీలలో మొక్కలను ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా నాటిన హరిత హారం మొక్కలకు కంచె ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు.


కల్వకుర్తిలో లలితాదేవిగా వాసవీమాత..


కొల్లాపూర్‌లో మహాచండీ దేవిగా..


తాడూరులో..

కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఏర్పాటుచేసిన మండపాల్లో కొలువుదీరిన అమ్మవారిని వివిధ రూపాల్లో అమ్మవారిని కొలిచారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రితో పాటు ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డిలకు స్వాగతం పలికారు. అచ్చంపేటలో శాకంబరిదేవిగా, అమ్రాబాద్, పదర మండల కేంద్రాల్లో మహాంకాళిదేవిగా, కొల్లాపూర్‌తో పాటు ఉప్పునుంతల, పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్పాముల, దేవల్‌తిరుమలాపూర్, లింగాలలో మహచండీదేవిగా, మన్ననూర్‌లో భ్రమరాంబదేవిగా, తెలకపల్లిలో లలితత్రిపురసుందరీదేవిగా, తాడూరులో మహాలక్ష్మీదేవిగా అమ్మవారిని అలంకరించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పలు మండపాల వద్ద అన్నదానం చేశారు.


కల్వకుర్తి వాసవీమాత దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి


అమ్రాబాద్ అమరేశ్వర ఆలయంలో..


అచ్చంపేట మారుతినగర్‌లో భక్తుల పూజలు


మన్ననూర్‌లో..


లింగాల పాతబజార్‌లో..


తెలకపల్లి మండలం రాంరెడ్డిపల్లిలో..


పెద్దకొత్తపల్లిలో..

సగర సంఘం జిల్లా అధ్యక్షుడిగా గట్టు శ్రీనివాసులు


గట్టు శ్రీనివాసులు

నాగర్‌కర్నూల్ రూరల్: జిల్లా సగర సంఘం అధ్యక్షుడిగా గట్టు శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడిగా గట్టు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వేముల సుధాకర్, కోశాధికారిగా పి.రాజు ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో సగరులు విద్యా, రాజకీయ రంగంలో ఎదిగేందుకు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా అధ్యక్ష పదవి హోదా కాదని పదవీకాలంలో పూర్తి నిబద్ధతతో పని చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు ఆర్‌బీ ఆంజనేయులు సాగర్, హరికిషన్ సాగర్, కుమారస్వామి, సత్యం, పట్టణ అధ్యక్షుడు కొమ్ముల బాలయ్య, నాయకులు అల్లం రాములు, కొమ్ముల జానకిరాములు, కొమ్ముల శ్రీనివాసులు, కొమ్ముల వెంకటయ్య, వావిలాల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించాలని ఆందోళన



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

లింగాల: మధ్యాహ్న భోజన నిర్వాహకులకు బిల్లులు చెల్లించాలని సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ 6 నెలలుగా వేతనాలు, వివిధ రకాల బిల్లులు రాక మధ్యాహ్న భోజనం వండే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం ఎంపీడీఓ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎండీ.సయ్యద్, కార్మికులు రాములమ్మ, అచ్చమ్మ, మంగమ్మ, లలిత, రేణుక, గోరెమ్మ, రామచంద్రమ్మ, కలమ్మ, రేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పండ్ల మొక్కలు పంపిణీ

మన్ననూర్: ఆగ్రో ప్లాంటేషన్‌లో భాగంగా వ్యవసాయ పొలాల గట్లపై పండ్ల మొక్కలను నాటేందుకు ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రైతులకు పండ్లు, కూరగాయల మొక్కలు పంపిణీ చేశారు. ఫౌండేషన్ ద్వార అందజేసిన 9 రకాల మొక్కలు నిమ్మ, సపోట, కొబ్బెర, జామ, ఉసిరి, నేరేడు, సీతాఫలం, కరివేపాకు, మునగ మొక్కలను మన్ననూర్, ప్రశాంతినగర్, మాచారం, వెంకటేశ్వర్లబావి గ్రామాలకు చెందిన రైతులు అందజేయగా వారి పొలాల గట్లపై మొక్కలను నాటారు. ఐసీఐసీఐ రూరల్ లైలీవుడ్ పాట్నర్ గంధం అంతయ్య సిబ్బందితో కలిసి వెంకటేశ్వర్లబావి గ్రామానికి చెందిన గిరిజన రైతు ఎల్లయ్య పొలంలో నాటిన మొక్కలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.


చెంచు రైతు ఎల్లయ్య పొలంలో నాటిన మొక్కలను పరిశీలిస్తున్న అంతయ్య


వివరాలు సేకరిస్తున్న ప్రత్యేకాధికారి అరుణారెడ్డి

ఎల్ఆర్ఎస్‌పై అవగాహన

తాడూరు: మండల కేంద్రంతో పాటు యాదిరెడ్డిపల్లిని సోమవారం ఎల్ఆర్ఎస్ జిల్లా పరిశీలన ప్రత్యేకాధికారి అరుణారెడ్డి సందర్శించారు. దరఖాస్తుదారులకు ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పించారు. డాక్యుమెంట్లను అధికారులకు అందజేయాలన్నారు. ఎంపీఓ బ్రహ్మచారి, కార్యదర్శి పవన్‌కుమార్, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

నాణ్యతగా గదుల నిర్మాణం పూర్తి చేయాలి

వెల్దండ: మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గదుల కొరత లేకుండా చూస్తామన్నారు. గదుల నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరైనట్లు తెలిపారు. సంబంధిత అధికారులకు నాణ్యతగా పనులు చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని మంత్రికి వినతి..

కల్వకుర్తిరూరల్: అర్హులందరికీ రుణమాఫీ చేయాలని మంత్రి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సోమవారం పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా పట్టణంలో నిర్మించిన 240 డబుల్‌బెడ్‌రూం ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని ఆంజనేయులు, నర్సింహ విన్నవించారు. ఉన్నారు.

రక్తపింజర పట్టివేత



మన్ననూర్: అచ్చంపేట పట్టణంలోని ప్రగతి కళాశాల సమీపంలో ఓ ఇంటిలోకి సోమవారం రక్త పింజర ప్రవేశించింది. గమనించిన కుటుంబసభ్యులు భయంతో బయటకు పరుగులు తీశారు. అటవీశాఖ అధికారులకు తెలపగా వారు ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంటుగా విధులు నిర్వహిస్తున్న స్నేక్ క్యాచర్ సుమన్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన ఫారెస్టు అధికారులు, సిబ్బంది సమక్షంలో రక్తపింజరను పట్టుకొని అడవిలో వదిలారు.

బాధిత రైతులను ఆదుకోవాలి



తాడూరు: మండలంలోని చర్ల ఇటిక్యాలలో నకిలీ వరి విత్తనాలు వేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న డిమాండ్ చేశారు. సోమవారం చర్ల ఇటిక్యాలలో రైతుల పంటలను పరిశీలించారు. అనంతరం కాశన్న మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న జిల్లా కేంద్రంలోని సంకల్ప ఫర్టిలైజర్ దుకాణ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.5 లక్షలు చెల్లించాలన్నారు. అధికారులు స్పందించి బాధిత రైతులకు న్యాయం చేయాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

కల్వకుర్తిరూరల్: మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం మాజీ సర్పంచ్ రాములు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.3వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, రవిగౌడ్, బాలజంగయ్య, సత్యనారాయణగౌడ్, మహేందర్, భీరయ్య తదితరులు ఉన్నారు.

తాడూరు: మండల కేంద్రానికి చెందిని శ్రీనివాసులు(48) అనారోగ్యంతో 10 రోజుల కిందట మృతిచెందాడు. సోమవారం దశదినకర్మ సందర్భంగా 1992–1993 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు మిత్రుడి కుటుంబానికి రూ.20వేలు అందజేశారు. రమేష్, ఎండీ గౌస్, బాలమియ, పర్వతాలు పాల్గొన్నారు.



అలుగును పునర్‌నిర్మించాలి

నాగర్‌కర్నూల్(బిజినేపల్లి): నందివడ్డెమాన్‌లోని ఆవులోనికుంట శిఖం భూమి ఆక్రమణకు గురైందని అధికారులు పరిశీలించి భూమిని స్వాధీనం చేసుకొని కుంటకు అలుగును పునర్‌నిర్మించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ బదావత్ సంతోష్‌కు వినతి పత్రం అందజేశారు. గతంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేసినా స్పందించలేదని వివరించారు. సర్వే నంబర్ 381లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వేముల శ్రీనివాసులుపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట స్థానిక కేవీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.


ఫిర్యాదు చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

ఏసీబీకి అప్పగించాలని..

నాగర్‌కర్నూల్: మున్సిపాలిటీలోని అవినీతి ఆరోపణల కేసును ఏసీబీకి అప్పగించాలని కోరుతూ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్‌కు బీఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షుడు పర్వీరాజ్ విన్నవించారు. పారదర్శంగా విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి చింతకుంట కల్యాణ్, కార్యదర్శి రాంచందర్, అసెంబ్లీ కమిటీ నాయకులు మడుపు నాగేష్ బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ, జిల్లా అధ్యక్షులు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలని..

వెల్దండ: మండలంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వినతి పత్రం అందజేశారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్, సేవాదల్ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, తదితరులు ఉన్నారు.

పనులు నాణ్యతగా చేపట్టాలి


పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి

నాగర్‌కర్నూల్: పనులు నాణ్యతగా చేపట్టాలని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు ఫంక్షన్‌హాల్ వెళ్లే చౌరస్తా, ప్రధాన రహదారిపై కల్వర్టు మరమ్మతు పనులకు సోమవారం ఆయన ప్రారంభించారు. రూ.23 లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. పనులను త్వరతగతిన పూర్తి చేస్తామన్నారు. సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాబురావు, కౌన్సిలర్లు సునేంద్ర, పద్మమ్మ, జక్కా రాజు, తదితరులు ఉన్నారు.

మైసమ్మ ఆలయం ఎదుట బోరు డ్రిల్లింగ్

బల్మూర్: మండలంలోని జినుకుంట శివారు కనకాల మైసమ్మ ఆలయం వద్ద సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నిధులతో తాగునీటి బోరు డ్రిల్లింగ్ వేయించారు. ఆలయానికి వచ్చే భక్తులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుండటంతో భక్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి వెంటనే బోరు డ్రిల్లింగ్ చేయించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. నాయకులు కొండశివగౌడ్, రవి, ఎల్లికంటి శ్రీనువాసులు, బాలయ్య, దశరథం, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.


జినుకుంట మైసమ్మ ఆలయం వద్ద బోరు డ్రిల్లింగ్ చేయిస్తున్న నాయకులు

మానిటరింగ్ సమావేశాలు నిర్వహించాలి


జిల్లా అధికారిణి రాజేశ్వరికి వినతిపత్రం అందజేస్తున్న రాజశేఖర్

మన్ననూర్: వికలాంగులు సమస్యలను అధికారులకు విన్నవించుకునేందుకు విజిలెన్స్ మానిటరింగ్ సమావేశాలు నిర్వహించాలని వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అధికారిణి రాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు. జీఓ నంబర్ 2016 చట్టం ప్రకారం మూడు నెలలకు ఒకసారి మానటరింగ్ సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు. జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని కోరారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు, నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్ : పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం డీపీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు తుమ్మ మహేష్ మాట్లాడుతూ కార్మికులుకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. సీఐటియూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, కోశాధికారి అశోక్, యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లేష్, రామకృష్ణ, వెంకట్‌రెడ్డి, తిరుపతయ్య, బాలస్వామి, వెంకటయ్య, మాసయ్య, తిరుపతయ్య, నవీన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

కల్వకుర్తిరూరల్: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని 5 మండలాలకు చెందిన ఉపాధ్యాయులను సోమవారం క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ శంకర్ నాయక్, క్లాస్‌మెట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్ హాజరై మాట్లాడారు. సామాజిక సేవలో పాల్గొంటూ అందరికి ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయులను శంకర్‌నాయక్, కల్మిచర్ల రమేష్‌ను మెమెంటోలు అందజేశారు. ఇటీవల రాష్ట్ర స్థాయి అవార్డు సాధించిన రఘురామారావును ప్రత్యేకంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు రాజేందర్, చారకొండ ఎంఈఓ జాన్సీ, జీహెచ్‌ఎం బాలు, రాజేంద్రప్రసాద్, శోభన్‌బాబు, నర్సిరెడ్డి, రాఘవేందర్, శ్రీధర్, సాయిబాబా, నెహ్రూప్రసాద్, గౌరయ్య, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులకు సన్మానిస్తున్న నాయకులు

సీపీఎం నాయకుల నిరసన

నాగర్‌కర్నూల్‌రూరల్: పాలస్తీనా దేశంపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ దాడులను ఖండించారు. యుద్ధంలో మొత్తం 50 వేల మందికి పైగా మరణించారన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అశోక్, రామయ్య, సుభాష్, మధు, సురేష్, సత్యనారాయణ, శివరాం, కుర్మయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిని నెలకొల్పాలి..

ఉప్పునుంతల: పాలస్తీనా దేశంపై ఇజ్రాయిల్ దేశం దాడులు ఆపి శాంతిని నెలకొల్పాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వి పర్వతాలు డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ సోమవారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దేశ్యానాయక్, అంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు